# జర్నలిస్ట్ కథలు

జొన్నలగడ్డ రాధాకృష్ణ



# శోక్‌దళ్

ౖవజాగోల నముజ్జ్వల దినవౖత్రిక కార్యాలయం యమా హడావుడిగా వుంది. ప్లాట్‌ఫారం మీదికి రైలూచ్చే నమయంలో స్టేషనుకి వొచ్చే కళలాంటి కళ వొచ్చేసింది.

ఈ పేవరాఫీసు ఇలా కళకళలాడి నుమారు ఆరు నెల్లయింది. ఆరు నెలల క్రితం ఓ ముఖ్యమంౖత్రి వడిపోయాడు. మళ్ళీ ఇవ్వుడు మరోడు వడబోతున్నాడు.

ఈ మధ్య తెలుగు జనం తెలివిమీరిపోయి ౖవజాగోల పేవర్ని మరీ అత్యవనర వరిస్థితిలో అనగా ముఖ్య మంౖత్రులు వడిపోయే నందర్భాల్లో మాౖతమే చదువుతున్నారు.

"నర్క్యులేషన్ మూడింతలు పెరిగింది. మీకు వుణ్యం వుంటుంది— పేవరు కాన్త ౖపైముకిద్దురూ" అని ఎడిటోరియల్ డిపార్ట్‌మెంట్ వాళ్ళని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాడు నర్క్యులేషన్ మేనేజర్.

అంతలో నుడిగాల్లా ౖవవేశించాడు ఆ వౖత్రిక ౖప్రింటర్, వబ్లిషన్ ఎడిటర్ ౖత్రయంబకం.

"నర్క్యులేషన్ మూడు రెట్లైనా పెరిగింది" ఈ మధ్య ఎడిటోరియల్సు ఘాటుగా రాయడమేగాక వద్యాలు కూడా రాస్తున్నాగదా ఇంకా ఎక్కువ పెరగాలే" అన్నాడు.

ౖవజాగోలకి ఏదైనా ౖడాబాక్ వుంటే అది ౖత్రయంబకమేనని ఎడిటోరియల్ సిబ్బంది అందరూ గట్టిగా నమ్ముతారు. అయితే ౖత్రయంబకం వౖత్రిక పెట్టుకున్నదే నంపాదకీయాలు, వద్యాలు రాయడానికి. అవి మానేసి ఎవరైనా మంచివాడిచేత రాయించమని చెపితే కొంవ మునుగుతుంది. వౖత్రికే మునివడేస్తాడు.

"అనలీ ముఖ్యమంౖత్రిని దింపాలని హైకమాండ్ డెనిషన్ తీనుకోడానికి ఈ మధ్యు నేను రానిన వద్యాలే కారణమని తన గదిలోకి వెళిపోయారు.

"అదిష్ఠాన వర్గం వరిశీలకుల్లో ఒహా తెలుగాయన వున్నాడు. ఆయనీ వద్యాలు చదివి ఈ వౖత్రిక్కి జాతీయ బాంకులిచ్చిన అవ్వులన్నీ గోళ్ళాడగొట్టి వొనూలు చెయ్యాలని డెనిషన్ తీనుకున్నట్టు నాకు విశ్వననీయ వర్గాల ద్వారా తెలిసింది" అన్నాడు స్టార్ రివోర్టర్ గుర్నాధం. స్టాఫంతా హర్షధ్వానాలు చేశారు.

ఆంధ్ర ౖవజానీకం ఓ నంవత్సరం క్రితం శోక్‌దళ్ పార్టీకి ఓటు వేసి గెలిపించింది అనుకోకుండా. ఈ పార్టీవాళ్ళు మాదాకోళం వాళ్ళలా ఇంటింటికీ తిరిగి ౖప్రాధేయవడుతుంటే ఒక్కో ఓటరూ పొన్లే పావం మనం ఒఖ్ఖళ్ళం వీళ్ళకి వేస్తే ఏం పోయింది, ఎలాగూ గెలవరు గదా అనుకుని ఒకళ్ళకు తెలియకుండా ఒకళ్ళు ఓటేసేశారు. టపీమని. శోక్‌దళ్ ౖవభుత్వం వొచ్చేసింది. రెండొందల మంది గెలిచేశారు. ముఖ్యమంౖత్రి వదవికి ఎవళ్ళని ఎన్నుకోవాలి అనే విషయం మీద అభిౖప్రాయ సేకరణ కోనం వరిశీలకులొచ్చారు. అవ్వుడు సీౖక్రెట్ బాలట్ పెట్టారు. చీటీలు తీసిచూస్తే ఒక్కో చీటీ మీదా ఒక్కో పేరుంది. ఎవరి మటుకూ వాళ్ళు తమ పేరే రానుకున్నట్టు తరవాత తేలింది. దాంతో వరిశీలకులకు వొళ్ళు మండిపోయి ఆ చీటీల్లోంచి కళ్ళు మూనుకుని ఓ చీటీ తీసేసి వాడే ముఖ్యమంౖత్రి అని ౖవకటించేశారు.

ఆ రోజే నూట తొంభై తొమ్మిది గొంతులు కలిసికట్టుగా గర్జించాయి. "వీడెన్నాళ్ళు ముఖ్యమంౖత్రిగా వుంటాడో మేమూ చూస్తాం" అని.

ఆ రోజునించీ ౖవజాగోల నర్క్యులేషన్ పెరగడం మొదలయింది.

ఉన్న రెండొందల మందిలో వంద మందికి మంౖత్రి వదవులిచ్చేశాడు ముఖ్యమంౖత్రి.

మిగిలిన వందమందికీ కార్పొరేషన్ అధ్యక్ష వదవులిచ్చేశాడు. అవ్వటికీ ఎమ్మెల్యేలుకాని ఛోటా మోటానాయకులు మిగిలిపోయారు. వాళ్ళు వౖత్రికల్లో తనని ఎలుగెత్తి తిడుతుంటే ఒకణ్ణి పిలిచి "సిక్కిం రాయబారిగా వేస్తాను తిట్టబోక" అని బతిమాలుకున్నాడు.

ఆ ఒకడూ వివరీతంగా నవ్వి

"ముఖ్యమంత్రీ నువ్వు రెండు విషయాలు తెలుసుకోవాలి. సిక్కిం వేరే దేశం కాదు. మన దేశంలోనే ఓ రాష్ట్రం. రాయబారుల్ని వేసేది నువ్వు కాదు. సెంట్రల్ గవర్నమెంటు. అది ఎగస్పార్టీ వాడి చేతిలో వుంది" అన్నాడు.

"రాయబారి కాకపోతే మానే బారూ రెస్టారెంటూ పెట్టుకోరాదూ" అని ప్రాధేయవడ్డాడు ముఖ్యమంత్రి.

ఇలా కనబడ్డవాడికల్లా ఏదో ఒవాటి ఇచ్చి ఓ నెల గడిపాడా ముఖ్యమంత్రి. ఈ నెలలో కార్ల నరదా, బంగళాల నరదా తీరిపోయింది డొక్కు శాఖలన్నీ తమకిచ్చి, కాష్ గిట్టుబాటు అయ్యే శాఖలన్నీ ముఖ్యమంత్రి తన దగ్గిరే వుంచేసుకున్నాడని.

"వామ్మ ముఖ్యమంత్రీ ఇలా తడిగుడ్డల్తో గొంతుకోస్తావా. వుండు నీవని చెవుతాం" అని పార్టీ మీటింగు పెట్టి ముఖ్యమంత్రిని

# కి జై

చితక తన్నారు. చొక్కా చించేశారు.

దీన్నే ప్రజాస్వామ్యం అంటారని, ప్రజాస్వామంలో ఎప్పుడూ భేదాభిప్రాయాలకు అత్యున్నత స్థానం వుంటుందనీ, ఇలా తమ పార్టీలో ప్రజాస్వామ్యం వెల్లి విరుస్తున్నందుకు హిట్లర్లలాంటి నియంతల చేతుల్లో వున్న ఎగస్పార్టీలకి జలసీగా వుందని, గాంధీ నెహ్రూ కలలుగన్న ప్రజాస్వామ్యం ఇలా తమపార్టీలో వెల్లివిరుస్తున్నందుకు తనకు ఒళ్ళు గగుర్పొడుస్తోందని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పి ఆనంద బాష్పాలు తుడుచుకున్నాడు ముఖ్యమంత్రి.


ఆ తరవాత ఆ పార్టీలో ప్రజాస్వామ్యం మరింత వెల్లివిరిసింది.

ఒకళ్ళనొకళ్ళు బీభత్సంగా తిట్టుకోసాగారు. ముఖ్యమంత్రి ఆరోగ్య శాఖ కూడా తన దగ్గిరే వుంచేసుకున్నది నర్సుల కోసమే నని అనేశాడు అనమ్మతివర్గం నాయకుడు. ఒక నర్సుతో నరనం ఆడుతున్న ఫోటో కూడా వత్రికలకి రిలీజ్ చేశాడు.

అనమ్మతి వర్గం నాయకుడు రాత్రివేళల్లో గళ్ళలుంగీ చారల బనీనూ వేసుకుని బ్యాంకు దొంగతనాలు చేస్తున్నాడని అన్నాడు ముఖ్యమంత్రి.

ఆర్నెల్లు ఇలా తిట్లతో గడిచిపోయింది ఈలోగా ముఖ్యమంత్రి ఎక్కడెక్కడ ఎంతెంత లంచం తీనుకున్నాడో వసిగట్టి ఆ లిస్టు రిలీజ్ చేశారు అనమ్మతి వర్గం వాళ్ళు.

ముఖ్యమంత్రికి వొళ్ళు మండిపోయి వివరీతంగా విస్కీ తాగేసి "లంచాలు




తీసుకుంటే తీసుకున్నాను నా ఇష్టం. లంచం తీసుకోని వాజమ్మ ఎవడున్నాడు దేశంలో. పార్టీ ఫండ్ కోసం లంచాలు తీసుకోమని అధిష్ఠాన వర్గం వాళ్ళే చెప్పారు. ఢిల్లీకి ఎన్ని నూట్ కేసులు చేర్చానో హైకమాండ్‌కి తెలుసు" అని ప్రెస్ వాళ్ళకి చెప్పేశాడు.

దాంతో హైకమాండ్‌కి తిక్కరేగి ఆ ముఖ్యమంత్రిని దించేసి లాటరీ ద్వారా మరో ముఖ్యమంత్రిని కూచోబెట్టింది.

ఈ ముఖ్యమంత్రి ఒక్కక్షణం కూడా వృథా చెయ్యలేదు. తన పార్టీలో ప్రతివాడూ లీడరే. వీళ్ళందరికీ లంచాల వంపిణీ చెయ్యాలంటే ఆంధ్రదేశంలో వున్న మొత్తం సొమ్ము కూడా చాలదు. ఎలాగూ మరో ఆరునెలల్లో తనని కూడా మార్చిపారేస్తారు. ఇంతెందుకు దావరికం అని మంత్రి వదవులకి, కార్పొరేషన్ వదవులకీ కూడా రేట్లు పెట్టి గోళ్ళూడగొట్టి డబ్బు తీసుకున్నాడు.

తొలి మంత్రి వర్గ నమావేశంలో "క్రామేడ్స్- మీ అందరికీ వదవులిచ్చాను. వనితనంతో నంపాయించుకోండి. ఎవర్నయినా తిట్టాలనిపిస్తే ఏ జార్జి బుష్‌నో తిట్టండిగానీ నన్ను మాత్రం తిట్టద్దు. నేను పోయిన ముఖ్యమంత్రి లాంటి వాణ్ణి కాను- అంతా నేనే తినాలనుకోను. ఎవరి శక్తి సామర్థ్యాలను బట్టి వాళ్ళు తినచ్చు" అని పౌష్టికాహారం విలువల గురించి నమాచరులకు వివరించాడు.

మంత్రులంతా విజృంభించారు.

వత్రికలనిండా లంచాల కథలు సీరియల్స్‌గా వచ్చాయి.

ఆ పార్టీ జాతీయ స్థాయి అధ్యక్షుడు ఏ రెండు మూడు నెల్లకో ఒకసారి పేవరు చూస్తాడు. అలా చూసినప్పుడు కనిపించింది లంచాల సీరియల్. అప్పుడు గుర్తొచ్చింది పార్టీ ఫండ్ కింద నూట్‌కేసులు ఈ కొత్త ముఖ్యమంత్రి వొచ్చిన దగ్గిర్నించీ అసలు రావడం లేదని. పాత ముఖ్యమంత్రే నయం వంద తీసుకుంటే వదైనా వంపించేవాడు.

వెంటనే ఫోన్ చేసి "ఒరేయ్ ముఖ్యమంత్రీ లంచాలు వివరీతంగా తీసుకుంటున్నావుట. ఢిల్లీలో మన పార్టీ వరువు గంగలో

కలిసిపోయింది. కబడ్దార్. వాళ్ళు దగ్గిన పెట్టుకోకపోతే పరిశీలకుల్ని వంపిస్తా" అన్నాడు.

అతని వుద్దేశం సూట్‌కేసుల రవాణా వెంటనే ఆరంభించమని.

ఈ ముఖ్యమంత్రి చర్మం మందం. అంచాత అతగాడి వుద్దేశం అర్థంగాక వెంటనే పి.ఏ.ని పిలిచి నక్సలైట్లందర్నీ కాల్చి పారెయ్యమన్నాడు.

వాడు వెళ్ళి డి.జి.పి.తో ఆ సంగతి చెపితే ఆయన బోలెడు నవ్వేశాడు.

"మా నాయనే నక్సలైట్లని కనిపించగానే కాల్చి పడెయ్యమన్నారా ముఖ్యమంత్రి! అసలు వాళ్ళు కనిపిస్తే కదా ! ఒహవేళ కనిపించినా ముందు వాళ్ళే కాల్చి పారేస్తారు. ఇదేం జరిగే పని కాదని చెప్పు" అన్నాడు.

పి.ఏ. ఆ సంగతి చెప్పేసరికి ముఖ్యమంత్రి హతాశుడై పోయాడు.

"ఓ పన్జెయ్ నేవీ వాళ్ళకి ఎయిర్‌ఫోర్సు వాళ్ళకీ నే చెప్పానని చెప్పు–నక్సలైట్లని వాళ్ళు కాల్చి పారేస్తారు" అన్నాడు.

నేవీ వాళ్ళూ ఎయిర్‌ఫోర్స్ వాళ్ళూ తమ మాట విన్నని, అంతగా పోలీసు వాళ్ళు కాదంటే హోంగార్డుల్ని ఒతిమాలుకోవాల్సి వుంటుందనీ చెప్పాడు పి.ఏ.

"ఎవళ్ళో ఒహాళ్ళని కాల్చమనవయ్యా బాబూ. ఢిల్లీలో మన ప్రిస్టేజీ పెరగాలి. నక్సలైట్లు కనబడకపోతే ఎవడు కనిబిస్తే వాణ్ణి కాల్చమను. ప్రెస్సు వాళ్ళని కాల్చమను. వాళ్ళురోజూ కనిపిస్తూనే వుంటారుగా" అని అరిచాడు ముఖ్యమంత్రి.

అలాగేనని శలవు తీసుకుని వెళ్ళబోయే ముందు కాస్త సిగ్గుపడుతూ అడిగాడు పి.ఏ.

"సార్ మా ఇంటివాడు ప్రతినెలా అద్దె అంటూ ప్రాణం తీస్తున్నాడు. వాడొక్కణ్ణీ కాల్పించుకోనా సార్."

"అమ్మ నాకొడకా నీకు క్వార్టర్స్ ఇస్తే దాన్ని అద్దెకిచ్చుకుని, వేరే చిన్న ఇంట్లో అద్దెకుంటున్నావా" అన్నాడు ముఖ్యమంత్రి.

"తమకు తెలియందేవుంది సార్. ధరలు మండిపోతున్నాయి. తమరు అనుమతిస్తే నా కోటాలో ఒఖ్ఖణ్ణి మాత్రం కాల్పించుకుంటా సార్" అన్నాడు పి.ఏ. నమ్రతగా.

"సరే అఘోరించు. వెంటనే రంగంలోకి దిగమని చెప్పు డి.జి.పి.కి" అన్నాడు ముఖ్యమంత్రి.

ఆ మర్నాడే లైసెన్స్ లేకుండా స్కూటర్ నడుపుతున్న ఓ ప్రెస్ రిపోర్టర్ లంచం ఇవ్వకపోయేసరికి కాల్చి వడేశాడు ఓ పోలీసు. రాంగ్‌సైడ్ వొస్తున్న మరో రిపోర్టర్‌ని షూట్ చేసేశాడు ఇంకో పోలీసు.

ఓ పోలీసాడు పేకాడి డబ్బులు పోగొట్టుకుని డబ్బులు గెలుచుకున్న వాళ్ళందర్నీ గాల్చిపారేశాడు.

రాష్ట్రంలో వందలకొద్దీ నక్సలైట్లు చచ్చిపోతున్నారు.

లంచాలు తీసుకుంటే తీసుకున్నాడులే గానీ రాష్ట్రాన్ని యమాగా కంట్రోల్ చేస్తున్నాడు ముఖ్యమంత్రి అని సంబరపడింది హైకమాండ్.



పర్సనల్

"మీ గర్ల్ ఫ్రెండ్‌తో చెప్పండి."

"ఏమని...?"

"మీకు లెటర్రాసేపుడు, 'పర్సనల్' అని హెడ్డింగ్ పెట్టొద్దని."

"కారణం...!"

"ఆ లెటర్ని మీ ఆవిడ తప్పకుండా పోస్టు మార్టరం చేస్తుంది."

— పి. రామారావు.

ఇలా రెండురెల్లు గడిచింది. ముఖ్యమంత్రి పేరు చెబితే జనం వొణికిపోతున్నారు. పోలీసులు కనబడితే చాలు పారిపోతున్నారు. మరీ అర్జంటు పనున్న వాళ్ళు, ప్రాణాలకి తెగించిన వాళ్ళూ తప్పితే ఎవళ్ళూ పగటిపూట కూడా బయటికి రావడం లేదు.

ఇలా ధర్మం నాలుగు పాదాలా నడుస్తూవుండగా అనుభవంలేని ఓ కుర్ర పోలీసు డ్యూటీలో చేరి రెండ్రోజులైనా ఇంకా ఎవణ్ణీ కాల్చలేక పోయానే అని మిక్కిలి చింతిస్తూ రివాల్వర్ పుచ్చుకుని రోడ్డమ్మట నడుస్తున్నాడు.

"ఒరేయ్, ఇట్రా. అంతలేసి మీసాలేవిటి? రాడీవా" అన్నాడు పోలీసు.

"అవున్రా రవుడీనే ఏం చేస్తావు" అన్నాడు మిలట్రీ వాడు గీరగా

"అయితే నడీగా నిలబడు. కాల్చిపారేస్తా" అని రివాల్వర్ పేల్చాడు కుర్ర పోలీసు.

అయితే తను నడీగా నిలబడకపోతే కుర్ర పోలీసు మనను గాయపడుతుందని తెలిసి కూడా ఆ మిలట్రీ వాడు కదిలిపోయాడు. ఫలితంగా గుండు వాడికి తగల్లేదు. పైగా కుర్ర పోలీసు మూడు వగలగొట్టాడు. చొక్కా పుచ్చుకుని మిలిట్రీ కాంపుకి లాక్కుపోయి అక్కడ వాణ్ణి అందరూ కలిసి చితకదన్నారు.

ఈ సంగత్తెలిసి పోలీసులు ఉగ్రులైపోయి మిలట్రీవాళ్ళ మీద విరుచుకు పడ్డారు. ఇరువర్గాలకీ మధ్య మూడు రోజుల యుద్ధం జరిగింది.

ఫలితంగా హైకమాండ్ ఇప్పుడు పరిశీలకుల్ని పంపింది.

"పోలీసు గాళ్ళు నా కొంప ముంచారు దేవుడో. ప్రెస్సు వాళ్ళని కాల్చండిరా అంటే మిలట్రీ వాణ్ణి కాల్చడం ఏవిట్రా బాబో" అని ఎలుగెత్తి ఏడిచాడు ముఖ్యమంత్రి.

"పరిశీలకులు నలుగురొచ్చారు. సాయంత్రానికి అయిపోవచ్చు అంత్యక్రియలు" అన్నాడు గుర్నాథం బయటికి బయల్దేరుతూ.

"ఇంకో నాలుగైదు రోజులు నడిస్తే బావుణ్ణు. మి సర్క్యులేషన్ నిలదొక్కుకుంటుంది." అన్నాడు సర్క్యులేషన్ మేనేజర్.

సాయంకాలానికి గుర్నాథం పట్టుకొచ్చిన వార్త విని ఎగిరి గంతేశాడు సర్క్యులేషన్ మేనేజర్.

ముఖ్యమంత్రి రవుడీల్ని పెట్టి పరిశీలకుల్ని తన్నించాడట. అందర్నీ ఆస్పత్రిలో చేర్చారు. ఢిల్లీ నించి కొత్త పరిశీలకుల్ని పంపడానికి పార్టీ అధ్యక్షుడు ఫారిన్ టూర్‌లో వున్నాట్ట. మరో వారం దాకా రాడట. కొత్త వాళ్ళొస్తే వాళ్ళనీ తన్నిస్తాం అని ముఖ్యమంత్రి సన్నిహిత వర్గాలు విశ్వసనీయ వర్గాలకి చెప్పాయట.

"జై శోకదళ్ పార్టీకీ జై" అన్నాడు సర్కులేషన్ మేనేజర్ బిగ్గరగా.